రేపటి నుంచి 'స్వచ్ఛదనం-పచ్చదనం'

కార్యక్రమ నిర్వహణపై సంబంధిత అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించిన ఉన్నతాధికారులు

మంచాల : కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి సుభాషిణి

షాద్‌నగర్‌రూరల్ : మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం

యాచారం : అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎంపీడీవో నరేందర్‌రెడ్డి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాన్ని ఈ నెల 5 నుంచి 9 వరకు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శనివారం రంగారెడ్డి జిల్లాలోని పలు మండలాల ప్రత్యేకాధికారులు సంబంధిత అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంతో కలిగే లాభాలను ప్రజలకు క్లుప్తంగా వివరించాలన్నారు. కార్యక్రమ నిర్వహణపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అందరినీ భాగస్వాములను చేయాలన్నారు. ర్యాలీలు నిర్వహించాలన్నారు. 5న స్థానిక నాయకులు, ఎస్‌హెచ్‌జీలు, యూత్, వార్డు కమిటీ సభ్యులతో సమావేశం, ర్యాలీలతోపాటు వివిధ కార్యక్రమాలు., 6న తాగునీరు, వర్షపు నీరు సంరక్షణ, 7న కాలువలు, నీరు నిలిచిన ప్రాంతాలు, గుంతలను పూడ్చడం, 8న ఆరోగ్యం, వీధి కుక్కల బెడదపై దృష్టిపెట్టడం, 9న ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ స్థలాలు శుభ్రంచేయడం, మొక్కలు నాటడడంతోపాటు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

- రంగారెడ్డి జిల్లా న్యూస్ నెట్‌వర్క్

తుర్కయాంజాల్ : కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ అనురాధ

షాద్‌నగర్‌టౌన్ : ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ నరేందర్

ఆమనగల్లు : ఎంపీడీవో ఆఫీసు వద్ద అధికారులతో ఎంపీడీవో కుసుమమాధురి

నందిగామ : జంగోనిగూడలో మహిళలకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి

కడ్తాల్ : తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శబరి

తుర్కయాంజాల్ : తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న శంకర్

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పలు మండలాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మహిళలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. తల్లి పాలు బిడ్డకు ఎంతో అమూల్యమైనవని, ముర్రుపాలు పిల్లలకు మొదటి టీకా అని తల్లులకు వివరించారు. శిశువు పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలే అందించాలని వారు తెలిపారు.

– రంగారెడ్డి జిల్లా న్యూస్ నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ



చేవెళ్ల టౌన్ : విరాళాలు సేకరిస్తున్న సీపీఐ నాయకులు

వరద బాధితులను ఆదుకోవాలి

చేవెళ్ల టౌన్, ఆగస్టు 3: కేరళ వరద బాధితులను ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి తెలిపారు. శనివారం చేవెళ్లలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ప్రజలందరూ అండగా నిలబడి ద్రవ్య రూపేణా, వస్తు రూపేణా సహాయం చేయాలని కోరారు.

అబ్దుల్లాపూర్‌మెట్ : ఇటీవలే అకాల వర్షాలు, వరదలు ముంపుతో కేరళ రాష్ట్రంలోని వయనాడ్ ప్రాంతంలో వందలాది కుటుంబాలు ఆగమయ్యాయని, వందలాది ప్రజలు ప్రాణాలు కోల్పోయిన సంఘటనకు సంబందించి వారికి తమ వంతు ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ సీపీఐ అబ్దుల్లాపూర్‌మెట్ మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విరాళాలు సేకరించారు ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా ధన, వస్తు రూపేణా సహాయ సహకారాలు అందజేయాలని కోరారు, విరాళాలను తక్షణమే వరద బాధితులకు పంపుతామన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్ : మండల కేంద్రంలో విరాళాలు సేకరిస్తున్న సీపీఐ నాయకులు



ఆమనగల్లు కస్తూర్బాగాంధీ పాఠశాలలో బాలసభ నిర్వహిస్తున్న విద్యార్థులు

బాలసభ.. భవితకు సోపానం

ఆమనగల్లు, ఆగస్టు 3 : బాలసభ.. విద్యార్థుల భవితకు సోపానమని ఎస్‌వో పద్మజ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో శనివారం బాలసభ నిర్వహించారు. విద్యార్థులే ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా, మండల విద్యాధికారులుగా, పాఠశాల ఎస్‌వోగా విధులు నిర్వహించి అలరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృతాలు, పాటల పోటీలు ఆకట్టుకున్నాయి.

శంకర్‌పల్లి తై బజార్ చార్జీల వసూళ్ల ప్రకటన

తైబజార్ చార్జీల వసూళ్ల వివరాలను తెలుపుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్

చేవెళ్ల రూరల్, ఆగస్టు 3 : శంకర్‌పల్లి మున్సిపాలిటీలో తై బజార్ వసూళ్ల ధరలను మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ సమక్షంలో శనివారం విక్రయదారులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్ని మున్సిపాలిటీలలాగే శంకర్‌పల్లిలో కూడా ప్రతిరోజూ తై బజార్ చార్జీలు వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు. కూరగాయలు, చెప్పుల దుకాణాలు, మిఠాయి దుకాణాలు, మిర్చి, అల్లం వెల్లుల్లి గడ్డలు, నూనె దుకాణాలు, పండ్ల బండ్లు, మాంసం దుకాణాలు, ఇతరత్రా దుకాణాలకు రూ.20 చొప్పున వసూలు చేస్తారని తెలిపారు. కాగా 4/6 ఫీట్ల షాపులకు రూ. 20 నుంచి రూ.15 వరకు తగ్గిస్తూ కౌన్సిల్ నిర్ణయించిందని చెప్పారు. బట్టల దుకాణాలకు రూ.30 చొప్పున వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు. ట్రాలీ ఆటోలు, లోడు బండ్లకు రూ.60 చొప్పున వసూలు చేస్తారన్నారు. డీసీఎం వాహనానికి రూ.100, ఇసుక ట్రాక్టర్లకు రూ.150, ఇతరములకు రూ.200 వసూలు చేస్తారని తెలిపారు. ఆగస్టు 1 నుంచి 31.03.2025 వరకు ఈ ధరలు అమలులో ఉంటాయని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

సమస్యలులేని వార్డులుగా తీర్చిదిద్దుతా

21వ వార్డు సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్మన్ నరేందర్

షాద్‌నగర్‌టౌన్, ఆగస్టు 3 : షాద్‌నగర్ మున్సిపాలిటీలోని వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి సమస్యలులేని వార్డులుగా తీర్చిదిద్దుతా అని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. మున్సిపాలిటీలోని 21వ వార్డును శనివారం కౌన్సిలర్ శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. వార్డుకు సంబంధించిన కాలనీల్లోని సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిరోజూ వార్డులను పరిశీలిస్తున్నామన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్నా పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతిఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వార్డుల్లో ఏవైనా సమస్యలుంటే స్థానిక కౌన్సిలర్, అధికారులు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పట్టణాభివృద్ధిలో భాగంగా వార్డుల్లో చేపట్టే అభివృద్ధి పనులకు స్థానికులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మోహన్ బాబు, వార్డు ఆఫీసర్లు వెంకట్రాంరెడ్డి, చంద్రశేఖర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

వైద్యం కోసం ఖర్చయిన డబ్బుల్లో సగం సీఎంఆర్‌ఎఫ్ నుంచి అందజేయాలి

మంచాల ఆగస్టు 3 : రోగులకు ప్రైవేటు ఆసుపత్రుల్లో అయిన వైద్య ఖర్చుల్లో సగం డబ్బులు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి అందజేయాలని సీపీఎం నాయకుడు, బండలేమూర్ మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. మంచాల మండలం బండలేమూరు గ్రామానికి చెందిన బెల్లీ శంకరయ్యకు రూ.10500, రజితకు రూ.8000 చికిత్స ఖర్చుల నిమిత్తం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి సహకారంతో మంజూరైన చెక్కులను ఆయన శనివారం బాధితులకు అందజేశారు ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చే డబ్బులు నిరుపేదలకు ఆర్థికంగా వెసులుబాటు ఇస్తున్నది కానీ.. వైద్య ఖర్చుల్లో సగం డబ్బులు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి అందజేస్తే పేదలకు మరింత మేలు చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

వినియోగదారుల సమస్యలను పరిష్కరించాలి

విద్యుత్ శాఖ ఏడీ యాదగిరి

ఆదిబట్ల, ఆగస్టు 3 : ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ వాడుతున్న వినియోగదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డీఈ యాదగిరి అన్నారు. శనివారం ఆదిబట్ల సబ్ డివిజన్ విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న యాదగిరి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్తు అందిస్తున్నప్పటికీ వినియోగదారులకు ఎలాంటి లోటు రాకుండా చూడాలని విద్యుత్ శాఖకు మంత్రివర్గం సూచించిందన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగిస్తున్న చెట్లను తొలగించాలన్నారు. పాతబడిన స్తంభాలను వెంటనే తొలగించి వాటి స్థానంలో నూతన స్తంభాలను ఏర్పాటు చేయాలన్నారు. అధికారులందరూ కలిసికట్టుగా పనిచేస్తూ నాణ్యమైన విద్యుత్తు అందజేయాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏడీ సైదులు. ఏఈ జయరాం, లైన్‌మన్ సురేందర్‌రెడ్డి, జూనియర్ లైన్‌మెన్, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

ఘనంగా కాటమయ్య బోనాలు

ఆదిబట్ల, ఆగస్టు 3 : శనివారం ఆదిబట్ల గ్రామంలో గౌడ కులస్తులు కాటమయ్య బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోతురాజుల వేషాలతో పెద్దఎత్తున గ్రామంలో మహిళలు బోనాలు ఎత్తుకొని కాటమయ్య గుడి వద్దకు వెళ్లి సమర్పించారు. కార్యక్రమంలో గీత కార్మికుల సంఘం అధ్యక్షుడు సాంబయ్యగౌడ్, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

ఇబ్రహీంపట్నం రూరల్, ఆగస్టు 3 : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని మండల ప్రత్యేక అధికారి నవీన్‌రెడ్డి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజలు రోగాల బారిన పడకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటమ్మ, ఎంపీవో లక్పతినాయక్ పాల్గొన్నారు.

అధికారుల అలసత్వం పేదలకు ఇబ్బందులు

కొత్తూరు, ఆగస్టు 3: అధికారుల అలసత్వం వల్ల కొత్తూరు మున్సిపాలిటీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవేందర్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తూరు పంచాయతీగా ఉన్నప్పుడు తెచ్చుకున్న అనుమతులతో ఇంటికి రెండో అంతస్తు కట్టుకుందాం అంటే పర్మిషన్ లేదని మున్సిపల్ అధికారులు ఆబ్జెక్షన్ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి అంతస్తుకున్న అనుమతి రెండో అంతస్తుకు ఎందుకు ఇవ్వడం లేదో మున్సిపల్ అధికారులు చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఎంతోమంది అనుమతులు లేకుండా ఇండ్లు కడుతున్నారని.. వారిని ఎందుకు నివారించడం లేదన్నారు. అసైన్డ్ భూముల్లో కూడా ఇల్లు నిర్మించుకున్నా మున్సిపల్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అన్ని అనుమతులు కలిగి ఉండి రెండో అంతస్తు ఇల్లు నిర్మించుకుంటే ఇది మున్సిపల్ నిబంధనలకు అనుకూలం కాదని ఇండ్ల నిర్మాణాలను ఆపుతున్నారన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

యాచారం సీఐ శంకర్‌కుమార్

సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న సీఐ శంకర్‌కుమార్

యాచారం, ఆగస్టు 3 : సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని యాచారం సీఐ శంకర్ కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని గురుకుల బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు శనివారం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సాయం పొందాల్సి వస్తే వెంటనే డయల్-100కు కాల్ చేయాలని చెప్పారు. అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేస్తే, మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సోషల్ మీడియాల్లో వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, వీడియోలు షేర్ చేయొద్దని సూచించారు. అపరిచితులు ఫొటోలను మార్ఫిడి చేసి బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా ఆకతాయిలు ఎగతాళి చేసినా, దాడులు, ర్యాగింగ్‌కు పాల్పడినా షీ టీంను ఆశ్రయించాలని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, పోక్సో కేసుల పర్యవసానాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సీసీ కెమెరాల ఉపయోగాలపై తెలుసుకోవాలన్నారు. రైతులు భూమిని తాకట్టు పెట్టి రుణాలు తీసుకునే సమయంలో మోసపోకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మద్యం, డ్రగ్స్ లాంటి నిషేధిత వస్తువులకు యువత దూరంగా ఉండాలని సీఐ సూచించారు. కార్యక్రమంలో పోలీసులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

షాబాద్ మండలం చిన్న సోలిపేట్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న గ్రామస్తులు

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

వెల్‌స్పన్ ఫౌండేషన్ సీఎస్ఆర్ హెడ్ సురేఖ

షాబాద్, ఆగస్టు 3: గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వెల్‌స్పన్ ఫౌండేషన్ సీఎస్ఆర్ హెడ్ సురేఖ అన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని చిన్న సోలిపేట్ గ్రామంలో వెల్‌స్పన్ ఫౌండేషన్, భాస్కర హాస్పిటల్, శ్రీబాలాజీ వైద్యశాల వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 105 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం డాక్టర్లు వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదలందరికీ ఉచిత వైద్యం అందించేందుకు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో వెల్‌స్పన్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, డాక్టర్లు క్రాంతి, సాయి, శిరీష, సంధ్య, భాస్కర్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

మానవ మనుగడకు మొక్కలే ఆధారం

సీఐ భూపాల్ శ్రీధర్

విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పిస్తున్న సీఐ

చేవెళ్ల టౌన్, ఆగస్టు 3: మానవ మనుగడకు మొక్కలే ఆధారం అని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీసత్యసాయి గ్రామర్ హైస్కూల్ విద్యార్థులు వనమహోత్సవం కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. చేవెళ్ల వేంకటేశ్వర ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన చేవెళ్ల సీఐ, పాఠశాల డైరెక్టర్స్ నాయుడు, వినోద్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి పర్యావరణంలోని పచ్చదనాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మానవ మనుగడకు మూలాధారమైన అడవులను కాపాడి వన్యప్రాణుల సంరక్షణకు మనమెంతో కృషి చేయాలని, అడవుల పెంపకంతో పాటు రహదారుల వెంబడి, గ్రామీణ ప్రాంతాల వీధుల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాల ఆవరణలో మొక్కలు విరివిగా పెంచితే మనకు ఆక్సిజన్ ఇచ్చి రోగాల బారిన పడకుండా రక్షిస్తాయన్నారు. మనిషి పుట్టింది మొదలుకొని ఆయువు పోయినంక మనల కాల్చే వరకు మనకు తోడు నీడై ఉండేవి వృక్షాలని.. ఈ పథకాన్ని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 2015 జూలై 3 నుంచి చిలుకూరు నుంచి ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్నేహలత, ఏవో శివరామ్, డైరెక్టర్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన

టెస్కాబ్ వైస్ చైర్మన్ సత్తయ్య

తుర్కయాంజాల్, ఆగస్టు 3 : రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన సాగుతుందని డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. శనివారం తుర్కయాంజాల్ రైతు సేవా సహకార సంఘం పాలకవర్గం సమావేశం సంఘం ప్రధాన కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు సత్తయ్య అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన సాగుతున్నదన్నారు. 50 మంది సభ్యులను సంఘంలో నూతనంగా చేర్చుకున్నట్లు తెలిపారు. 18 మంది రైతులకు రూ.కోటీ39లక్షలు రుణాలుగా అందజేయడానికి తీర్మానం చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, తుర్కయాంజాల్ రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ రాంరెడ్డి, డైరెక్టర్‌లు సంజీవరెడ్డి, స్వప్న, యాదగిరి, సత్యనారాయణ, సంఘం కార్యదర్శి రాందాస్ పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలు, పిల్లల బాగోగులు నిర్వహించడంలో అంగన్‌వాడీ టీచర్ల సేవలు వెలకట్టలేనివని ఐసీడీఎస్ చేవెళ్ల సీడీపీవో శోభారాణి అన్నారు. అంగనాడీ టీచర్లుగా రిటైరైన షాబాద్ మండలానికి చెందిన శకుంతల(ఎర్రోనిగూడ), సరస్వతి(కేశవగూడ)తో పాటు, చేవెళ్ల క్లస్టర్‌లో రిటైరైన అందరినీ శనివారం సన్మానించారు. – షాబాద్, ఆగస్టు 3

దింపుడు కల్లం తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

డీటీవినోద్‌కుమార్‌కు వినతిపత్రమిస్తున్న మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, నాయకులు

కడ్తాల్, ఆగస్టు 3 : మండల కేంద్రంలోని మాదిగ కులస్తులకు చెందిన శ్మశాన వాటికలో గల దింపుడు కల్లాన్ని గుర్తు తెలియని వ్యక్తులు తొలగించారు. ఈ మేరకు శనివారం తహసీల్దార్ కార్యాలయంలో డీటీ వినోద్‌కుమార్‌ను మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ.. దింపుడు కల్లాన్ని కూల్చినవారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వినతిపత్రం అందించినవారిలో నాయకులు జంగయ్య, పెంటయ్య, సాలయ్య, అంజి, వెంకటేశ్, నర్సింహ, సురేశ్ అంజయ్య, గణేశ్ ఉన్నారు.

ఉద్యోగాలు కల్పిస్తామని మాయమాటలు

మొయినాబాద్, ఆగస్టు 3 : శంకర్‌పల్లి మండల కేంద్రంలోని కేజీబీవీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 2021లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాశారు. ఇంటర్ పరీక్షలు రాసి ఫలితాలు రాకముందే మొయినాబాద్ మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామ రెవెన్యూలో ఉన్న ఓ దవాఖానలో పనిచేస్తున్న హెడ్ నర్సు శంకర్‌పల్లిలోని కేజీబీవీ కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులను పిలిచి జీఎన్ఎం చేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రభుత్వ, ప్రైవేట్ దవాఖానల్లో మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయని నచ్చచెప్పారు. ఉద్యోగం చేసుకుంటూ , నర్సింగ్ కళాశాలలో జీఎన్ఎం కూడా పూర్తి చేయవచ్చని చెప్పింది. చదువుకుంటూ ఉద్యోగం చేయడానికి అవకాశం లభిస్తుందని ఆశపడ్డారు. దవకానలో ఉద్యోగం చేసుకుంటూ చదువుకోవచ్చని విద్యార్థులకు చెప్పి హైదరాబాద్‌లోని ఓ నర్సింగ్ స్కూల్ యాజమాన్యాన్ని దవాఖానకు పిలిపించింది. కళాశాలలో అడ్మిషన్ తీసుకుంటే ఏడాది ఫీజు రూ.15వేలు చెల్లించాలని, ఉద్యోగం ఇక్కడే చేసుకుంటూ ఉన్నప్పుడు నర్సింగ్ కళాశాల తరగతులు కూడా దవాఖానలోనే నిర్వహిస్తామని, ట్యూటర్ కూడ ఇక్కడికే వస్తారని నచ్చజెప్పి ఒప్పించారు. తమ మంచి కోసమే చెబుతున్నారని ఆశపడిన విద్యార్థులు తమ విద్యార్హత సర్టిఫికేట్లు ఇవ్వడానికి ఒప్పుకొన్నారు. దవఖానలో ఉద్యోగం చేస్తే రూ.15 వందలు సైఫండ్ కూడా ఇస్తామని చెప్పి విద్యార్థులచే నర్సు ప్రాక్టీస్ చేయించుకున్నారు. మూడు నెలలలైనా క్లాసులు ప్రారంభం కాలేదు. ఫీజు కట్టించుకున్న తరువాత విద్యార్థులకు పరీక్ష రాయడానికి హాల్ టికెట్లు పంపలేదు. తమ జీవితం ఆగమైనా సరే తమ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఒత్తిడి చేశారు. అయినా పట్టించుకోకపోవడంతో సంబంధిత కళాశాల ఎదుట విద్యార్థినుల ఆందోళన చేపట్టి న్యాయం చేయాలని కోరారు.

ఆదరబాదరాగా వర్గీకరణకు ఆమోదం తెలపటం సరైంది కాదు

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 3 : సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలో ఏడుగురు సభ్యులు 6:1 నిష్పత్తిలో ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకిస్తూ తీర్పును ఇవ్వటం సరైంది కాదని మాలమహానాడు ఆధ్వర్యంలో శనివారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. 341 ఆర్టికల్‌కు విరుద్ధంగా చేసే అధికారం కోర్టుకు లేదు. ఒకవేళ చేయాలనుకుంటే 3/4 పార్లమెంట్ సభ్యుల ఆమోదంతో చట్టం చేయాలి. అలా కాకుండా ఆదరబాదరాగా వర్గీకరణ చేయటం తప్పుఅని ఆక్షేపించారు.

16 నుంచి పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ ఆలయాల పునఃప్రతిష్ఠాపనోత్సవాలు

కొత్తూరు ఆగస్టు 3 : పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ ఆలయాల పునఃప్రతిష్ఠాపన మహోత్సవాలను ఈ నెల 16 నుంచి మూడు రోజులపాటు నిర్వహిస్తామని కొత్తూరు మున్సిపాలిటీ పెద్దలు తెలిపారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను శనివారం విడుదల చేశారు. ఆగస్టు 22న పోచమ్మ బోనాలు, 23న మైసమ్మ బోనాలను జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు చెప్పారు.

అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లను కేటాయించాలి

నందిగామ, ఆగస్టు 3 : మండల కేంద్రంలో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను గతంలో కేటాయించిన అర్హులైన పేదలకు వెంటనే అందించాలని శనివారం సీపీఎం నందిగామ మండల కార్యదర్శి సాయిబాబా డబుల్ బెడ్ రూం లబ్ధిదారులతో కలిసి నందిగామ తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్‌లకు వినతిపత్రం అందజేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

షాద్‌నగర్, ఆగస్టు 3 : గిరిజన గురుకుల కళాశాలలో ఐదు సంవత్సరాల ఎమ్మెస్సీ విద్యను అభ్యసించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని షాద్ నగర్ గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నీతా శనివారం ఒక